

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# సైకో వీరంగం...

**-పలువురికి తీవ్ర గాయాలు**

**-కల్తీ కల్లు తాగి ఉండొచ్చని పోలీసుల అనుమానం**

**వికారాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**
ఓ యువకుడు ఉన్నట్టుండి సైకోగా మారి చిన్నా..పెద్ద అనే తేడా లేకుండా విచక్షణా రహితంగా దాడీ చేశాడు. ఒక్కసారిగా కాలనీలోని ప్రజలు ఇండ్లలోకి పరుగులు తీశారు. సైకో నుంచి తప్పించుకునే వీలులేని చిన్నారులు.. వృద్ధులు తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో కొంతమంది యువకులు ధైర్యం చేసి సైకోను చితకబాది పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన సుమన్ అనే యువకుడు గత కొంతకాలంగా తాపీ మేస్త్రీ పను లు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం సమయంలో సుమన్ ఒక్క సారిగా సైకోగా మారిపోయాడు. తనతోపాటు పని చేసుకుంటున్న వారిపై దాడీ చేయడంతో పాటు.. చుట్టుపక్కల కనిపించిన చిన్నారులు, వృద్ధులు, మహిళలపై దాడీ చేసి తీవ్రంగా గాయపరిచాడు. దాదాపు 10 మందికి పైగా గాయపర్చాడు. దీంతో కొంతమంది యువకులు ధైర్యంతో ముందుకు వచ్చి సైకోగా మారిన సుమన్‌ను చితకబాది..తాళ్ళతో కట్టివేశారు. తదనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న వికారాబాద్ పోలీసులు సుమన్‌ను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నగరంలోని ఉస్మా నియా ఆసుపత్రికి సుమన్ తీసుకువెళ్తామని కుటుంబ సభ్యులు కోరడంతో సుమన్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. సుమన్ ఒక్కసారిగా సైకోగా మారడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీయగా.. సుమన్ కల్లు, ఇతర మద్యం కలిపి సేవించి ఉంటాడని, దాని ప్రభావం వల్లనే సైకోగా ప్రవర్తించి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. మెడికల్ రిపోర్టు వస్తే గానీ ఖచ్చితమైన కారణాలు తెలుపలేమని పోలీసులు పేర్కొంటున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు.

## నర్సరీల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాల గుర్తింపు

**బొంరాస్‌పేట్,డిసెంబర్ 16ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న నర్సరీలకై ప్రభుత్వ స్థలాలను గుర్తించినట్లు ఎంపీడీఓ పాండునాయక్ తెలిపారు.శుక్రవారం ఆయన మండల పరిధిలోని వడిచెర్ల,ఎన్నెమీది తండాలలో ఏపీఓ మల్లిఖార్జున్,పంచాయతీ కార్యదర్శులతో కలిసి నర్సరీల ఏర్పాటుకు ఆయా గ్రామాలలో అనువైన ప్రభుత్వ స్థలాలను గుర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ,ప్రైవేట్ భూముల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఇకపై ప్రభుత్వ భూముల్లోనే ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ప్రభుత్వ అనువైన స్థలాల్లో మార్చుటకు సంభందిత సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

## అమర జవాన్లకు నివాళులు

**శామీర్‌పేట, డిసెంబరు 16, ప్రభాతవార్త**
విజయ్ దివస్ సందర్భంగ అమర జవాన్లకు చిత్రపటంకు పూలమాల వేసి కెసిఆర్ సేవాదళం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొని నివాళులు అర్పించారు. శుక్రవారం విజయ్ దివస్‌ను పురస్కరించుకుని శామీర్‌పేటలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్, బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొని అమర జవాన్లకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెసిఆర్ సేవాదళం జిల్లా కార్యదర్శి నర్సింహ్మారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, నాయకులు శశియాదవ్, బి.చందర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో కెసిఆర్ సేవాదళం నాయకులు,బిఆర్ఎస్ నాయకులు అమరజవాన్ల చిత్రపటానికి నివాళులు అర్పించిన దృశ్యం

# మెదడు వాపు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి**

**-ఈ నెల 27వ తేదీ నుంచి జిల్లాలో టీకాలు వేసే కార్యక్రమం ప్రారంభం**



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి,డిఎంఅండ్‌హెచ్‌ఓ, తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి డిసెంబరు 16, ప్రభాతవార్త**
జిల్లా వ్యాప్తంగ మెదడు వాపు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున పిల్లలందరికి టీకాలు వేయించాలని విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా టాస్క్‌ఫోర్సు కమిటీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది 9నెలల నుంచి 15సంవత్సరాల వయస్సు ఉన్న వారికి ఒక డోస్ వ్యాక్సిన్ టీకాలు అందజేస్తారని అన్నారు. జిల్లా వ్యాప్తంగ అన్ని స్కూల్స్‌లో 5సంవత్సరాల నుంచి 15సంవత్సరాల వరకు వయస్సు కల్గిన విద్యార్థులకు, అంగన్‌వాడి కేంద్రాలలో 9నెలల నుంచి 5సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు అందించటంతో పాటు బడి బయట ఉండే పిల్లలందరికి మెదడువాపు రాకుండ ఉండటానికి ఈ వ్యాక్సిన్స్‌లు 0.5ఎంఎల్ వారి కండరాల్లోకి టీకా ద్వారా ఇస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన ప్రారంభించనున్నట్లు, జిల్లా వ్యాప్తంగ 11లక్షల 26వేల 236మంది పిల్లలకు ప్రతి నిత్యం 200మందికి ఒక ఆరోగ్య కార్యకర్త ఈ టీకాలును ఇస్తారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మొదటి రెండు వారాలు పాఠశాలల్లో టీకాలు వేయటం జరుగుతుందని మూడవ వారం జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాల్లో టీకాలు ఇస్తారని అన్నారు. పాఠశాలల్లో ఎఎన్ఎం, ఆశవర్కర్, స్కూల్ హెడ్‌మాస్టర్, క్లాస్ టీచర్ ఒక బృందంగ ఏర్పడి ఉంటారని, అంగన్‌వాడి కేంద్రాల్లో నలుగురు ఎఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్, ఆశకార్యకర్త, అంగన్‌వాడి ఆయా ఉంటారని అన్నారు. వీరి ఆధ్వర్యంలోనే పిల్లలకు టీకాలు వేయటం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి పందులు, పక్షుల ద్వారా వ్యాప్తి చెందుతుందని, మెదడువాపు వ్యాధి నివారణ లేదని, ఆ వ్యాధి సోకిన వారిలో ముప్పై శాతం మందికి మరణం సంభవిస్తున్నందున అలాంటివి జరగకుండ టీకాలను వేయటం జరుగుతుందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని టీకాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాస్, డిఇఎంఓ వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఇమ్మ్యునైజేషన్ అధికారి డాక్టర్ సరస్వతి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నారారయణ రావు, ప్రోగ్రామ్ ఆఫీ సర్లు డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రాంకుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాడైపోయిన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలి

**- రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలిపిన ఎంపీపీ**

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్‌లో గల వరంగల్ జాతీయ రహదారికి గల సబ్‌రోడ్డుకు శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టి ఆధునీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీపీ రోడ్డుపై బైఠాయించి నిరసన చేశారు. అవుశాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారికి గల సబ్‌రోడ్డు, వంతెన కింద రోడ్డు నిర్మాణం లేకపోవడంతో గుంతల మయంగా మారింది. పలుమార్లు ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. అప్పుడప్పుడు తాత్కలిక మరమ్మత్తు పనులు చేసి మమాయని అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ఎప్పటిమాదిరిగానే అధికారులు గుంతలు పూడ్చుడానికి రాగా సంబంధిత అధికారులను ఎంపీపీ వై. సుదర్శన్‌రెడ్డి అడ్డుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అవుశాపూర్ వద్ద సబ్‌రోడ్డుతో పాటు వంతెన కింద బీటీ రోడ్డు నిర్మించాలని సంబంధిత అధికారులతో వాగ్వివాదానికి దిగారు. గుంతల మయంగా మారిన ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోవడంతో పాటు గాయాల బారిన పడ్డారని అన్నారు. ఇకనైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీతో పాటు బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కె. మల్లేశ్, వెంకటేశ్ గౌడ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



అవుశాపూర్‌లో వరంగల్ జాతీయ రహదారి సబ్‌రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం.

# ముస్లింల శ్మశానవాటికను పాతస్థలంలోకే మార్చాలి

**-సర్వేనంబర్ 166లో ఆసుపత్రి, మార్కెట్ నిర్మిచాలి**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో ముస్లీంల స్మశానవాటికకు కేటాయించిన స్థలాన్ని పాతచోటుకు మార్పిడి చేయాలని మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ చిల్కూరి హేమలతతో పాటు పలువురు నాయకులు శుక్రవారం ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కొండాపూర్ సర్వేనంబర్ 166 లోని ప్రభుత్వభూమిలో ప్రజాప్రయోజనార్థం వంద పడకల ఆసుపత్రి, మార్కెట్‌సముదాయం, ఆధునిక సామాజిక భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈస్థలంలో బలహీనవర్గాల వర్గాల కాలనీ ఉందని, ప్రభుత్వ బాలికల ఐటిఐ నిర్మాణం జరుగుతుందని, పక్కనే ఉన్న వెంచర్లలో ప్రజలు ఇండ్ల నిర్మాణం చేసుకుంటునా న్నరని తెలిపారు. సర్వేనంబర్ 166లో ముస్లీంల కోసం స్మశానవాటికకు 2 ఎకరాల స్థలం కేటాయించడాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు, కొండాపూర్ వాసులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ నుంచి ఏలాంటి ఆదేశాలు రాకుండానే ఇక్కడ పనులు చేపట్టడంతో స్థానికులు అభ్యంతరం తెలిపారని కమీషనర్‌కు వివరించారు. గతంలో సర్వేనంబర్ 152లోని ప్రభు త్వభూమిలో హిందువులకు 2 ఎకరాలు, ముస్లీంలకు 2 ఎకరాల చొప్పున రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్థలాలు కేటాయించగా మున్సిపల్ కౌన్సిల్ నుంచి నిధులు మంజూరు చేయడంతో హిందూ స్మశాన వాటికలో పలు దహనవాటికతో పాటు ఇతర అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ముస్లీంలకు కేటాయించిన స్థలంలో వారు ఏలాంటి అభివృద్ధి చేసుకోకుండా ఈస్థలం వద్దంటూ సర్వేనంబర్ 166లో 2 ఎకరాలు కేటాయించాలని కోరడం సమంజసంగా లేదని పేర్కొన్నారు. జనావాసాలు, ప్రభుత్వ బాలికల ఐటిఐ ముందు ప్రజలకు సౌకర్యాలు కల్పించాల్సిన ప్రాంతంలో ముస్లీంలకు స్మశానవాటికకు స్థలం ఇవ్వడంతో స్థానికంగా ఇబ్బందులు వస్తాయని తెలిపారు. హిందుస్మశానవాటిక పక్కనే ముస్లీం సోదరులకు కేటాయించిన స్థలంలోనే ఖబ్రస్తాన్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపి ప్రజల అభిప్రాయం సేకరించి స్థలాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కౌన్సిలర్లతో పాటు మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం లక్ష్మారెడ్డి, వెంకటేశ్వరరావు, నాయకులు కళ్లెం రవికాంత్‌రెడ్డి, బొంత సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కాశిరెడ్డి, మాధ వరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ముత్యంరెడ్డి, నారాయణ, మధుసూధన్‌రెడ్డి, పోచిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్, సంజీవరెడ్డి తదితరులు వినతిపత్రంలో సంకాలు చేసి కమీషనర్‌కు అందజేశారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ వేమనరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కొండాపూర్ నాయకులు

## కొనసాగుతున్న బొడ్రాయి పునఃనిర్మానోత్సవాలు



బొడ్డురాయికి జలాభిషేకం నిర్వహిస్తున్న పండితులు

**మేడ్చల్, డిసెంబర్ 16. ప్రభాతవార్త :**
మేడ్చల్ పట్టణంలో బొడ్డురాయి పున:నిర్మానోత్స వాలు ఔకొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు వేద పండితుల ఆధ్వర్యంలో పూజలు ప్రారంభమయ్యాయి. మంటప పూజ, అగ్ని ప్రతిష్టాపన, చండీ హోమం, జలాది వాసం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ దేవాలయం నుడి బొడ్డురాయి ఊరేగింపు ప్రారంభించి పురవీదుల గుండ నిర్వహించగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జలాభిషేకం చేశారు. డప్పు చప్పుల్లతో పెద్ద ఎత్తున అంగరంగవైభవంగా జరిగిన ఈ వేడుకతో పట్టణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, పుర ప్రముఖులు, కుల పెద్దలు, ఆయా పార్టీల నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎక్కడా చెత్తను కాల్చవద్దు

**-వికారాబాద్ జిల్లా పంచాయితీ అధికారి తరుణ్ కుమార్**

**దౌల్తాబాద్,డిసెంబర్ 16,ప్రభాతవార్త:**
గ్రామాల్లో ఎక్కడ కూడ చెత్తను కాల్చవద్దని వికారాబాద్ జిల్లా పంచాయితీ అధికారి తరుణ్ కుమార్ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలంలోని ఎంపీడీఓ కార్యలయంలో పంచాయితీ కార్యదర్శులకు,టెక్నికల్ అసిస్టెంట్‌లకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా డీపీఓ మాట్లాడుతూ..గ్రామాల్లో ఎక్కడ కూడ చెత్తను కాల్చవద్దని,డంపింగ్‌యార్డ్‌లో తడి,పొడి చెత్తను వేరుచేసి వేయాలని పంచాయితీ కార్యదర్శులకు,టెక్నికల్ అసిస్టెంట్‌లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమల స్వామి,ఎంపీఓ రవీందర్,ఏపీఓ రజీనికాంత్,టీఏలు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ

## హత్యాయత్నం చేసిన వ్యక్తికి జైలు శిక్ష

**షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** వ్యవసాయ పొలం వద్ద ఒకరిని చంపడానికి ప్రయత్నించిన వ్యక్తికి ఐదు సంవత్సరాల జైలు, రూ.35100 జరిమానాను కోర్టు విధించిన సంఘటన శుక్రవారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.... బొబ్బిలిగామ గ్రామం షాబాద్ మండలానికి చెందిన మెక్కొండ వెంకటయ్య తండ్రి మల్లయ్య తన పొలం పక్కన పొలం ఉన్న చిల్కమర్రి నర్సింలుతో పొలం గట్టు విషయంలో తరచూ గొడవ పడేవాడు. ఆ తగాదాలతోనే అతనిపై కక్ష పెంచుకుని హత్య చేసేందుకు తేది:09-09-2014 రోజున చిల్కమర్రి నర్సింలు పొలం నుండి ఇంటికి వస్తున్న సమయంలో తన పొలం వద్ద కతిత్తతో ఎదురు చూసి చిల్కమర్రి నర్సింలు దగ్గరకు రాగానే కత్తితో దాడి చేసి చంపటానికి ప్రయత్నించినాడు. అతని నుండి తప్పించుకున్న చిల్కమర్రి నర్సింలు ఆ సమయంలోనే షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి షాబాద్ ఎస్సైలు నాగరాజు, శ్రీధర్‌లు కేసు నమోదు చేసి విచారణ జరిపి కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించి నింధితునికి శిక్షపడేలా చర్యలు తీసుకున్నారు. పూర్వాపరాలు పరిశీలించిన ఆనరబుల్ అడిషనల్ స్టేషన్ కోర్టు చేవెళ్ల న్యాయమూర్తి మహేష్‌నాథ్ నింధితునికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.35100 జరిమానాలు విధించారు. కేసులో సరైన ఆధారాలు నిరూపించి నింధితునికి శిక్షపడేలా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉపేందర్, సీడీవో వెంకటేష్, బ్రీపింగ్ ఆఫీసర్ రఘుపతిరెడ్డి కృషి చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నర్సరీల నిర్వహణపై క్షేత్రస్థాయి పరిశీలన

**-స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు**

**కుల్కచర్ల డిసెంబర్ 16,ప్రభాతవార్త :**
నర్సరీల నిర్వహణపై క్షేత్రస్తాయి పరిశఅన జరిపి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు హెచ్చరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని తిర్మలాపూర్, బండమీదితండా, లాల్‌సింగ్‌తండా, పుట్టపహడ్,సాల్వీడ్,హన్మ్యానాయక్‌తండా,చెల్లాపూర్ గ్రామాల నర్సరీలను ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలు అన్నిటిలోనూ సోమవారం వరకు బ్యాగ్ కంప్లీట్ చేయాలని ఆయన ఆదేశించారు.అవసరమైన మొక్కల ఉత్పత్తికి గాను ప్రభుత్వం ఊరికి ఒక నర్సరీని కేటాయించిందని అదికారులు ఆయా నర్సరీలలో మొక్కల పెంపకానికి లక్ష్యాన్ని నిర్దేశించాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో టెక్నికల్ అసిస్టెంట్ భగవంతు కుమార్,ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

**మొక్కలు ఏపుగా పెరిగేలా కృషి చేయాలి : ఎపిఒ వెంకటేష్‌గౌడ్**
మొక్కలు ఏపుగా పెరిగేలా నర్సరీ నిర్వహకులు కృషి చేయాలని కుల్కచర్ల ఎపిఒ వెంకటేష్‌గౌడ్ అన్నారు.శుక్రవారం ఆయన ముజాహిద్‌పూర్, అల్లాపూర్, రాంరెడ్డిపల్లి, ఎత్తుకాల్వతండా, దాస్యనాయక్‌తండా,బొట్యనాయక్‌తండా,పీరంపల్లి,కామునిపల్లి తదితర గ్రామాల నర్సరీలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాదికారుల ఆదేశానుసారం సోమవారం లోగా బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలని మొక్కలు ఆరోగ్యంగా ఏపుగా పెరిగేలా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచిం చారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల పంచాయతి అదికారి కరీం మరి యు ఈసి,గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.



నర్సరీలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు

## పోలీస్ పరీక్షల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన షాద్‌నగర్ యువతులు

**షాద్‌నగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త) :**
పోలీసు ఉద్యోగం అంటేనే ఎన్నో సవాల్‌లు, ఎన్నో అటుపోట్లు ఎదుర్కొన్ని నిలబడాలి అలాంటి పోలీస్ ఉద్యోగాలు సాధించడానికి నేడు అత్యధిక శాతం యువతులు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగానే షాద్‌నగర్ నియోజకవర్గం పరిధిలో ఓ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఒక సంవత్సరం పాటు ఉచిత కోచింగ్ ఇవ్వడంతో ఎంతో మంది మహిళలు, యువతులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పోలీస్ ఉద్యోగాలకు సన్నద్దమై ఫిజికల్ ఈవెంట్స్‌లో ఏకంగా 29 మంది అదరగొట్టారు. కోచింగ్ తీసుకున్న యువతులు ఉద్యోగమే లక్ష్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో కఠోరా కసరత్తులు చేసి భళా అనిపించుకున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ఫిజికల్ ఈవెంట్స్‌లో సత్తా చాటిన వారిలో సుధా, గీత, పావని, కల్పన, సరిత, నాగేశ్వరి, కవిత, శ్వేత, నవ్య, అర్చన, శ్వేత యాదవ్, సబిత, జయమ్మ, ప్రభావతి, కీర్తన, హర్ష, స్వాతి, వీణ, అనిత, హారిక, గౌతమి, శశిరేఖ, మనీషా, రజిత, చందన, మాలిని, నవిత, మమత తదితరులు ఉన్నారు. భవిష్యత్తులో కచ్చితంగా పోలీస్ ఉద్యోగం సాధిస్తామనే లక్ష్యంతో పరీక్షలకు సిద్ధమవుతున్నారు. వీరికి కోచ్ నరేందర్ మంచి సహాయం అందజేస్తున్నాడు.



ఫిజికల్ ఈవెంట్స్‌లో ఉత్తీర్ణత సాధించిన యువతులు

## పొన్నాల్‌లో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా... కౌలు రైతు మృతి

**-వ్యవసాయ పొలంలో జరిగిన సంఘటన వైనం**

**శామీర్‌పేట, డిసెంబరు 16, ప్రభాతవార్త**
పొన్నాల్ గ్రామంలోని వ్యవసాయ పొలం వద్ద వ్యవసాయం పనులు చేస్తుండగ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి కౌలు రైతు ఈరన్నగారి నర్సింహ్మ(55) మృతిచెందారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామంలోని వ్యవసాయ పొలం వద్ద ఈ సంఘటన జరిగింది. స్థానికుల, పోలీసుల కథనం ప్రకారం పొన్నాల్ గ్రామానికి చెందిన ఈరన్నగారి నర్సింహ్మ గత కొన్నాళ్ల నుంచి వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయ పనులు చేస్తుండగ ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి కౌలు రైతు ఈరన్నగారి నర్సింహ్మ మృతిచెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. పోలీసులు విచారణ జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ మార్చురికి తరలించారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు కోరుతున్నారు.



పొన్నాల్ గ్రామంలోని వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడిన దృశ్యం

## శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో టిబి రోగులకు పోషకాహార కిట్స్ పంపిణీ



శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో టిబి రోగులకు పోషకాహారను అందజేసిన జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సంధ్యారాణి. వైద్యులు, రీప్ ఇన్ జాయ్ సంస్థ వారు, హాస్పిటల్ సిబ్బంది దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 16, ప్రభాతవార్త**
శామీర్‌పేట ఆరోగ్యకేంద్రంలో ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కింద రీప్ ఇన్ జాయ్ సంస్థ ఆధ్వర్యంలో టిబి రోగులకు పోషకాహార కిట్స్‌ను జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సంధ్యారాణి, పలువురు పాల్గొని అందజేశారు.శుక్రవారం శామీర్‌పేట ఆరోగ్య కేంద్రంలో టిబి రోగులకు పిఎంటిబిఎంబిఎ ఆధ్వర్యంలో పోషకాహార కిట్స్‌ను ఆమెతో పాటు డాక్టర్ కె.శ్రీకాంత్, రీప్ ఇన్ జా య్ సంస్థ ప్రసిడెంట్ రవిచందర్, సభ్యులు శ్రీనాథ్, మహాలక్ష్మయ్య, మనీష, సమి అహ్మద్, రామకృష్ణ పలువురు పాల్గొని 21మంది టిబి రోగులకు కిట్స్‌ను అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-35 క్వాటాళ్ల రైస్, వాహనం స్వాధీనం**

**ఘట్‌కేసర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం జగ్యతండాకు చెందిన భుక్య రాజేందర్ (26) రేషన్ బియ్యం లబ్దిదారుల నుంచి తక్కువకు కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. పోలీసులకు అందిన సమాచారం మేరకు ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా బియ్యం సంచులు తరలిస్తున్న వాహనాన్ని అనుమానంతో ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. బియ్యం తరలిస్తున్న రాజేందర్‌ను పోలీసులు విచారించగా ఘట్‌కేసర్, భువనగిరి, తుర్కపల్లి ప్రాంతాల నుంచి రేషన్‌కార్డు మీద బియ్యం పొందిన లబ్దిదారుల నుంచి కిలోబియ్యం 10 నుంచి 12 రుపాయల చొప్పున కొనుగోలు చేసి శామీర్‌పేట్‌కు చెందిన మహేశ్ అనే వ్యక్తికి కిలోబియ్యం 15 నుంచి 16 రుపాయల చొప్పున విక్రయించినట్లు గుర్తించారు. 70 గన్ని సంచులలో దాదాపు 35 క్వింటాళ్ల బియ్యాన్ని, అశోక్ లీలాండ్ దోస్త్ (టిఎస్30టిఎ-2488) వాహనాన్ని పట్టుకొని ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈకేసులో పీడీఎస్ బియ్యం విక్రేత రాజేందర్, కొనుగోలు దారు మహేశ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపారు.

## చెరువులోకి మురికి నీరు చేరకుండా చర్యలు

**ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**


చినరాయుని చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

అల్వాల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: చెరువులు సుందరీకరణలో బాగంగా మురికి నీరు చేరకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. శుక్రవారం అల్వాల్ చినరాయుని చెరువును స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ ఇరిగేషన్ జిహెచ్ఎంసి విభాగాలకు చెందిన అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఎగువ ప్రాంతాలు నుంచి వస్తున్న మురికి నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఎమ్మెల్యే కోరారు. కాలనీ బస్తీలు నుంచి వస్తున్న మురికి నీటితో చెరువులు కలుషితమవుతున్నాయని మైనంపల్లి వివరించారు. గతంలో చెరువులోకి మురికి నీటి మళ్ళింపు బ్యూటిఫికేషన్‌కు నిధులు మంజూరు అయినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు సమీపంలోని శిఖం ఇతర పట్టాదారులు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగమణి సర్కిల్ కమిషనర్ నాగమణి ఇరిగేషన్ డిఇ పవన్ కుమార్ ఏఈఈ పృధ్వి డిఇ ప్రశాంతి టిఆర్ఎస్ నేతలు బల్వంత్ రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

## ఈ నెల 19న యూనైటెడ్ క్రిస్మస్ వేడుకలు



విలేకర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న యూసిసిసి చైర్‌పర్సన్ డాక్టర్ జి.డి.అరుణ, ప్రతినిధులు యేసుదాస్, జెమ్స్, స్లీవా గల్లేలీ

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: యూనైటెడ్ క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ -22 ఆధ్వర్యంలో ఈ నెల 19న సికింద్రాబాద్ వైఎంసీఏలో 44వ యూనైటెడ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు యూసిసిసి చైర్‌పర్సన్, ఐఏఎస్,రిటైర్డ్ అధికారిని డాక్టర్ జి.డి.అరుణ్, కో-చైర్‌పర్సన్,మాజీ ఐఏఎస్ అధికారి కె.ఆర్.డబ్ల్యు యేసు దాస్‌లు తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ వైఎంసీఏలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ క్రిస్టియన్ ఆర్గనైజేషన్‌లోని క్యాథలిక్, మెథడిస్ట్, సిఎస్ఐ, బ్యాప్టిస్ట్ వంటి స్వతంత్ర సంఘాల క్రైస్తవులను ఏకతాటిపైకి తెచ్చి ఎసంతోషంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఈ ఉత్సవాలకు రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ ప్లానింగ్ బోర్డు చైర్మన్ వినోద్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొనున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా వివిధ సంఘాల బిషప్‌లు, మత గురువులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ ఎసందర్భంగా యేసుక్రీస్తుకు జననానికి సంబంధించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూసిసిసి ప్రధాన కార్యదర్శి జెమ్స్‌సిల్వస్టర్, కార్యదర్శి స్లీవా గల్లేలీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దేవాలయం వద్ద నీటి ఇబ్బందిని శాశ్వతంగా తొలగించాం

**నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్**


భక్తుల సౌకర్యార్థం నార్సింగిలోని రక్త మైసమ్మ ఆలయం వద్ద రూ.5.లక్షలు పెట్టి బోర్ వేయిస్తున్న మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్

నార్సింగి, డిసెంబర్ 16 ప్రభాతవార్త : దశాబ్దాల కాలంగా కొలిచిన వారికి కొంగు బంగారంగా నిలుస్తున్న నార్సింగి రక్త మైసమ్మ అమ్మవారి ఆలయం వద్ద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్ పేర్కొన్నారు. నార్సింగిలోని రక్త మైసమ్మ ఆలయం వద్ద రూ.5.లక్షల తన సొంత డబ్బును వెచ్చించి 1,250.ఫీట్ల బోర్ వేయించి, మోటార్, పైప్‌లైన్ పనులను పూర్తి చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ యాదవ్ మాట్లాడుతూ మహిమాన్విత రక్త మైసమ్మ అమ్మవారిని గండిపేట్, గోల్కొండ, శంకర్‌పల్లి, శేరిలింగంపల్లి మండలాల పరిధిల్లోని గ్రామాల ప్రజలు ఇలవేల్పుగా కొలుచుకుంటున్నారని తెలిపారు. తమ కష్టాలను కడ తేర్చాలని అమ్మవారిని కోరుకున్న భక్తులు తమ కోరికలు తీరగానే ఇక్కడికి వచ్చి సాంప్రదాయ బద్దంగా బోనాలు, ముడుపులు సమర్పించుకుంటారని వివరించారు. అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఇబ్బందిని తీర్చాలన్న ఉద్దేశంతోనే నా సొంత డబ్బులు రూ.5.లక్షలు వెచ్చించి బోర్, మోటార్, పైప్‌లైన్‌లు ఫిటింగ్ చేయిస్తున్నామని తెలిపారు. అమ్మవారి కరుణతో బోర్‌లో పుష్కలంగా నీరు వచ్చిందని, ఇప్పుడు ఆలయానికి వచేనచ భక్తులకు నీటి ఇబ్బందులు తలెత్తవని మంచిరేవుల మాజీ సర్పంచ్ మేకల ప్రవీణ్ యాదవ్ తెలిపారు. బోర్ వేయించిన సర్పంచ్ ప్రవీణ్ యాదవ్‌ను గండిపేట్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రామేశ్వరం నర్సిహ్మా, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నేత పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్, గండిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్ తదితరులు అభినందించారు.

## సేవా కార్యక్రమాలలో ముందుండే వైశ్యులకు గుర్తింపు ఇవ్వాలి

**పలు ఆర్యవైశ్య సంఘాల నేతలు డిమాండ్**



రమేష్‌రాంను సత్కరిస్తున్న ఆర్యవైశ్య సంఘాల నేతలు

ధర్నాచౌక్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: సేవా కార్యక్రమాలలో ముందుండే వైశ్యులను రాజకీయ పార్టీలు గుర్తించాలని, వైశ్యులకు గుర్తింపు ఇచ్చే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని పలు ఆర్యవైశ్య సంఘాల నేతలు స్పష్టం చేశారు. బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్‌గా రెండవ సారి నియమితులైన మల్లంపేట రమేష్‌రాంను ముషీరాబాద్ ఆర్యవైశ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోసం వైశ్యులందరూ సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ స్థాయి నుండి బీజేపీలో నిబద్ధతతో పనిచేస్తున్న రమేష్‌రాంకు వచ్చే ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఆర్యవైశ్య హాస్టల్ ట్రస్ట్ ఛైర్మన్ గంజి రాజమౌళిగుప్తా, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడం దయాకర్, ఫార్మా అసోసియేషన్ ప్రతినిధి నేతి రాజేశ్వర్‌రావు, రాజశేఖర్‌గుప్తా, చల్లా శివకుమార్, గంప మల్లేశం, గౌరవయ్య, వెనిశెట్టి సుధాకర్‌గుప్తా, నాగభూషణం, సింగారపు రమేష్, లింగ ప్రకాష్, గుబ్బ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మారంపల్లి లక్ష్మీనారాయణ



లక్ష్మీనారాయణను ప్రకటన పత్రాన్ని అందజేస్తున్న అధ్యక్షులు వెంకట్, దానయ్య తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్,రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మారంపల్లి లక్ష్మీనారాయణను బరిలో దింపుతున్నట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలిపింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షులు కె.వెంకట్, జనరల్ సెక్రటరీ దానయ్యలు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘం, గత 5సంవత్సరాలుగా రాష్ట్రంలో విద్యారంగ పరిరక్షణ కొరకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈక్రమంలోనే పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు స్వేచ్ఛగా నిరుపేదల వాణిని చట్టసభల్లో వినిపించడానికి విద్యావంతుడైన మారంపల్లి లక్ష్మీనారాయణను బరిలో నిలుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రతినిధులు జె.రామచంద్రయ్య, సిద్దయ్య, హేమచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## విఎస్టీ అధ్యక్ష ఎన్నికల్లో నామినేషన్ వేసిన విఎస్ఆర్

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: విఎస్టీలో ఐదవసారి తానే విజయం సాధిస్తానని యూనియన్ అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న ప్రస్తుత అధ్యక్షుడు వి.శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. విఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష పదవికి 20న ఎనికలు జరుగుతున్న సందర్భంలో గురువారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో ఆయన నామినేషన్ పత్రాలను కార్మిక శాఖ జాయింట్ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డికి రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ 5వసారి తాను తిరిగి అధ్యక్షుడిగా విజయం సాధిస్తానని, ఈ సారి మంచి అగ్రిమెంట్ చేస్తానని, నామినేషన్ వేసేందుకు నిర్వహించిన ర్యాలీని చూస్తేనే తేలిపోయిందని అన్నారు. మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కార్మికలోకానికి తన జీవితాన్నే త్యాగం చేశారని, ఆయన వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంటూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విఎస్టీలో 60 సంవత్సరాలకు రిటైర్‌మెంట్ ఘనత సాధించింది నాయిని నర్సింహారెడ్డి అని అన్నారు. 61 సంవత్సరాలకు రిటైర్ అయ్యే విధంగా యాజమాన్యంతో మాట్లాడుతానని తెలిపారు. కొంత మంది కొన్ని కుయుక్తులు పన్నారని, అవన్నీ నేటి ర్యాలీతో చెల్లాచెదరయ్యాయని అన్నారు. ముందు నాగమయ్యకుంట అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి ర్యాలీగా కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి మహమూద్ ఆలీ కుమారుడు ఆజం, యూనియన్ ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ప్రభాకర్, నరేందర్‌గౌడ్, రవియాదవ్, థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే సాయన్న


అన్నా నగర్ చౌరస్తాలో అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సాయన్న,గజ్జెల నాగేశ్, టీ.ఎన్.తదితరులు

కంటోన్మెంట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. కంటోన్మెంట్ 2వ వార్డులోని అన్నా నగర్ చౌరస్తాలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బేవరేజస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్,టిఆర్ఎస్ నాయకులు నివేదిత, దేవులపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ఆహ్వానం


ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌లకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నిజాంపేట్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: సాంగ సపరివార సమేత పాండురంగస్వామి వారి ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానంద్‌లకు శుక్రవారం ఆలయ ధర్మకర్త ఆగం పాండు ముదిరాజ్,ఆగం రాజు ముదిరాజ్‌లు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఉదయం గం10:41నిమిషాలకు కుంభ లగ్నమున శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య పరంపర శ్రీ సీతారామచంద్ర గోపాలకృష్ణ మఠ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ యోగానంద సరస్వతి స్వామి వారిచే యంత్ర ప్రతిష్ఠ,ప్రాణ ప్రతిష్ఠ,మంత్ర హవాహనములు, హోమము,బలిప్రధానం, మహకుంభా భిషేకము లు, పూర్ణాహుతి కార్యక్రములలో పాల్గొనాలని ఆహ్వానించా రు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాదయాత్ర ప్రారంభం


ప్రజా యాత్రను ప్రారంభించిన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీఎంపి వివేక్‌వెంకటస్వామి, సురేఖఓంప్రకాష్‌బిస్వా

గన్‌ఫౌండ్రి,డిసెంబర్ 16ప్రభాతవార్త: బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల్లో నిత్యం ఉంటారు. అనేదానికి కార్పొరేటర్ డాక్టర్ సురేఖోం ప్రకాష్‌బిస్వా చేపట్టిన ప్రజాపాదయాత్ర సాక్ష్యమని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి.వివేక్ వెంకట్‌స్వామి అన్నారు. శుక్రవారం కార్పొరేటర్ డాక్టర్ సురేఖ,తెలంగాణ బిజెపి దళితమోర్చ ఉపాధ్యక్షులు ఓంప్రకాష్‌బిష్మ తమ మూడురోజులపాదయాత్రను గన్‌ఫౌండ్రి డివిజన్‌లో సాయిబాబాగుడిలో పూజలు చేసిన అనంతరం కార్యకర్తలతో కలిసి ఇసామియాబజార్ మేఘరాజ్‌భవన్ వద్ద పాదయాత్రను ప్రారంభించారు. ఈ ప్రజాపాదయాత్రను వివేక్‌వెంకట్‌స్వామి, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండుయాదవ్‌లు జెండాను ఊపి ప్రారంభించారు. రెండుసంవత్సరాలు పూరైన సందర్బంగా ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్లాలని నిర్ణయించుకోవడం అభినందనీయమన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్‌గా మారిన ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో తమఓటుద్వారా గట్టిబుద్ది చెబుతారని జోస్యం చెప్పారు. నిత్యం ప్రజల్లో ఉండే నాయకులనే ప్రజలు ఎన్నుకుంటారన్నారు. బిజెపినాయకులు జ్ఞానేశ్వర్, కె.రాణి,రాకేష్,నిర్మల్,వివేక్,దీపక్,రంజిత్‌కుమార్,సుదర్శన్, శ్యామ్, అరవింద్‌కుమార్,కిషోర్, సాయిగౌడ్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

## షారుక్‌ఖాన్, దీపికాపదుకోనే నటించిన పఠాన్ సినిమాను నిలిపివేయాలి

**దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్**

అప్జల్‌గంజ్, డిసెంబర్ 16ప్రభాతవార్త :హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా షారుక్‌ఖాన్,దీపికాపదుకోనే నటించిన పఠాన్ సినిమాను బ్యాన్ చేయాలని కోరుతూ జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారంరాత్రి ఎంజెమార్కెట్ చౌరస్తావద్ద షారుక్‌ఖాన్,దీపికాపదుకోనే దిష్టిబొమ్మలను బిజెపినాయకులు, కార్యకర్తలతో కలిసి దగ్ధం చేశారు. ఈసినిమాను నగరంలోథియేటర్లలో ప్రదర్శిస్తే తీవ్రపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి హిందువు ఈసినిమాను వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామకృష్ణ, రఘుకాంబ్లే, అనిల్‌యాదవ్, శివ, సాయి,రాజుయాదవ్,నర్సింగ్,సందీప్,రచ్చన,కాజల్,కల్పన, రంజిత,ప్రాచీజైన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ద్వారానే దేశంలో అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయి : దేవిప్రసాదరావు

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్బంగా ముఖ్యమంత్రి కెసిఆర్‌ను తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పోరేషన్ పూర్వ చైర్మన్, టిఎన్జీఓ పూర్వ నేత దేవిప్రసాదరావు కలిసి అభినందనలు తెలిపారు. పార్టీ ఆవిర్భావంతో దేశ వ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు.


హైటెక్స్‌లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు

## తొలితరం తెలుగు కవి వేములవాడ భీమకవి

**తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్**

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: తొలితరం తెలుగు కవి వేములవాడ భీమకవి అని తెలంగాణ ఫిలిం ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ అన్నారు. ఎందరోమహానుభావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త వేములవాడ భీమకవి జయంతి సభ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘసేవకులు పిఎస్ఆర్.మూర్తి, ప్రముఖ నిర్మాత, సంఘసేవకులు తుమ్మల రామసత్యనారాయణ, ప్రముఖ గాయకుడు శ్రీధరం రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ కేవలం చాటుపద్యాల ద్వారానే సాహితీలోకంలో చిరస్థాయిగా నిలిచిన దిట్ట వేములవాడ భీమకవి అని, రాఘవపాండవీయం, నృసింహపురారం, శతకంఠ రామాయణం, జ్యోతిష్యామృతసారం, కవిరాక్షసీయం, లకోటాప్రశ్నశాస్త్రము, భావప్రకాశిక, భీమేశ్వర నాడీనినాదం, గణిత శాస్త్రగ్రంథం, హరవిలాసం, బసవపురాణం వంటి కావ్యాలను రచించారని అన్నారు.

## పట్టాలు దాటుతూ రైలుఢీకొని యువకుడు మృతి

నాంపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త : నాంపల్లి (హైదరాబాద్) జీఆర్పి పరిధిలో సనత్‌నగర్ భరత్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా గుర్తుతెలియని రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతిచెందాడు. హైదరాబాద్ జీఆర్పి హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు తెలిపిన వివరాల్లోకి ప్రకారం ... సనత్‌నగర్ భరత్‌నగర్ రైల్వేస్టేషన్ల మధ్య కిలోమీటర్లు నంబరు 174/20ఎ-22ఎ వద్ద అప్‌లైన్‌లో గురువారం రాత్రి 8.40 గంటల సమయంలో వేగంగా వస్తున్న రైలును గమనించక పట్టాలు దాటుతున్న యువకుడిని ప్రమాదవశాత్తు రైలు ఢీకొనగా తీవ్రగాయాలు రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయస్సు 35-40 సంవత్సరాలు. ఎత్తు 5.4 అడుగులు, గుండ్రనిముఖం, నలుపు జుట్టు, పక్కటె ముకల ఎడమవైపు పుట్టుమచ్చ ఉంది. మృతుడు తెలుపురంగు గీతల ఫుల్‌హ్యాండ్స్ షర్టు, తెల్ల బనియన్, కాఫీరంగు డ్రాయర్, నీలంరంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతదేహానికి పంచనామా చేసి, కేసు నమోదుచేసి ప్రభుత్వ ఉస్మానియా ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మార్చురీలో భద్రపరిచారు. మృతుల సంబంధీకులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కోసం జీఆర్పి నాంపల్లి రైల్వే పోలీసుస్టేషన్ నంబరు 040-23202238లో లేదా హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శ్రీనివాసులు మొబైల్ నంబరు 9848343544లో సంప్రదించవచ్చునని తెలిపారు.

## పైనీరు ముత్యాలమ్మ ఆమ్మవారి విగ్రహం ఊరేగింపు


శ్రీ పైనీరు ముత్యాలమ్మ ఆమ్మవారి విగ్రహం ఊరే గింపు

చార్మినార్, డిసెంబరు 16 ప్రభాతవార్త : దూద్‌బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో వి గ్రహ పున: ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీ ముత్యాలమ్మ అమ్మ వారి విగ్రహం ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది.మందిరం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంది.మహిళలు అమ్మవారి విగ్రహానికి భక్తి శ్రద్దలతో హారతులు ఇచ్చారు.వేద పండితులతో సకల దేవతల మండప అలంకారం,గణపతి హోమం వైభవంగా జరిగాయి.ఈ కార్య క్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులు వెంకటాచలం ముదిరాజ్,డి.ఆనంద్ గుప్తా,బలబోజు శ్రీనివాస్ చారితో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజనులు క్రీడల్లో రాణించి కీర్తీని తెస్తున్నారు



క్రీడల్లో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న గిరిజనులు ఎసిఇ అకాడమీ చైర్మన్ గోపాలకృష్ణమూర్తి

అప్జల్‌గంజ్, డిసెంబర్ 16 ప్రభాతవార్త: క్రీడల్లో గిరిజనులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణకు కీర్తిని తెస్తున్నారని ఎసిఇ ఇంజనీరింగ్ అకాడమీ చైర్మన్ గోపాల కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పలు పతకాలను సాధించిన తేజావత్ సుకన్యను అభినందించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ పేద క్రీడాకారులను ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు,ధనిక వర్గాల,ప్రజలు,ముందుకు రావాలన్నారు. అనంతరం తేజావత్ సుకన్య ప్రసంగిస్తూ కామన్‌వెల్త్ చాంఫియన్‌షిప్‌పోటిలు, ప్యారిస్‌లో 2024లో జరిగే ఒలింపిక్ పోటిలల్లో బంగారు పతకం సాధించడమే తన లక్ష్యమన్నారు. ఎసిఇ అకాడీమి చైర్మన్ గోపాలకృష్ణ మూర్తి, బి.శోభన్‌బాబుల ఘనత అన్నారు. ఇదేకాకుండా పవర్ లిఫ్టింగ్ శిక్షకుడు కొలను రవీందర్‌రెడ్డి, వేయింట్ లిఫ్టింగ్ శిక్షకుడు రాజుశేఖర్‌ల పాత్రకూడా ఎంతో ఉందన్నారు.ఈకార్యక్రమంలో వెంకట్ బంజారా, సుధీర్‌చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, డిసెంబరు 16 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 17వ తేదీ శనివారం ఉదయం 10 నుంచి 12 గంటలు వరకు పాతబస్తీలోని షలక్‌నుమా, ఫారూఖీనగర్,ఫాతిమా నగర్,గఫారియా మసీదు,నాగులబండ,12 నుంచి 2 గంటలు వరకు ఫాతిమానగర్,వికలాంగుల కాలనీ,3 నుంచి 5 గంటలు వరకు గుంతల్ షా దర్గా,హబీబ్ నగర్, రోషన్‌కాలనీ, వికలాంగుల కాలనీ,వట్టెపల్లి, ముస్తాఫానగర్,నైస్ హోటల్,గుంతల్ షాదర్గా, మహమూదియా కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్న ట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

**సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు**

## వినియోగించుకోవాలి


కెఎస్ నగర్‌లో వృద్ధాప్య ఫించను కార్డులను అందజేస్తున్న కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని కెఎస్‌నగర్ ఆర్‌బి నగర్ బస్తీలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన కొత్త పెన్షన్ కార్డును అర్హులైన లబ్దిదారులకు, వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిదిలోని అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం నుంచి మంజూరైన పథకాలను నేరుగా అందే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈకార్యక్రమంలో కెఎస్‌నగర్ బస్తీ అధ్యక్షులు రజాక్, శివ, మాదవచారి, అమీర్, జాకీర్ పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున అన్నదానం

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త : వెంగళరావునగర్ జిటియస్ దేవాలయ ప్రాంగణంలోని శ్రీసాయిబాబా 14వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయంనుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబాను ఆరాధించారు. ఈ సందర్భంగా భక్తులకు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ చిన్నరమేష్, అర్చకులు మహేష్ శాస్త్రి, శశికాంత్ పాండే, ఫణి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేపు గాయత్రినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు

యూసుఫ్‌గూడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గాయత్రినగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఈనెల 18వతేది ఆదివారం జరుగనున్నాయి. ఇందులో రెండు పానెల్ పోటీలో ఉన్నాయి. పి సంజీవరెడ్డి పానెల్‌లో అధ్యక్షుడిగా సంజీవరెడ్డి ఉపాధ్యక్షులుగా రాజశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా టి.సంజీవ, సంయుక్త కార్యదర్శిగా నిశాంత్, కోశాధికారిగా వెంకటరమణలు పోటీలో ఉన్నారు. వీరు బాణం విల్లు గుర్తుతో పోటీలో ఉండగా మరో అభ్యర్థి కాశీనాథ్‌చారి అధ్యక్షునిగా, కటకం వాసు ఉపాధ్యక్షునిగా, మధు సూధన్‌రెడ్డి ప్రధాన కార్యదర్శిగా, ఎమ్‌డి యూసుఫ్ సంయుక్త కార్యదర్శిగా, శ్రీలత కోశాధికారిగా పోటీలో ఉన్నారు. వీరు ఉదయించే సూర్యుని గుర్తుతో పోటీలో పాల్గొంటున్నారు. ఈ ఎన్నికలకు అధికారులుగా టివిఎస్ రాజు, ఎ విఠలయ్య, కె సూరిబాబులు వ్యవహారిస్తున్నారు. అదేరోజు ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు.

## ఎస్పీ బాలు తొలిపాటకు 56 వసంతాలు

చిక్కడపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త: గానగంధర్వులు డాక్టర్ ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యంను స్మరించుకుంటూ ఆయన మొట్టమొదట రికార్డింగ్ జరిగిన తొలి పాటకు 56 వసంతాలు పూర్తయిన సందర్బంగా ఆ పేరుతో శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత గోర్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులను అభినందన సత్కారకార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎస్‌బిఐ డీజీఎం, ప్రముఖ సాహితీవేత్త వెంకట్ గరికపాటి హాజరై గాయనీ గాయకులను సత్కరించారు. ఆత్మీయ అతిథులుగా ఘంటసాల స్వర్ణకంకణ గ్రహీత, అమెరికా కోకిల, గానకళారత్న, హాలీవుడ్ నేపథ్య గాయనీ మణిశాస్త్రి, సంగీత దర్శకులు, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడమి వ్యవస్థాపకులు కె.రామాచారి, బృందావనం సుబ్రహ్మణ్యం, సినీ నేపథ్యగాయకులు వినోద్‌బాబు, నంది అవార్డుగ్రహీత సురేఖామూర్తి, శశికళాస్వామి, గాయకుడు వైఎస్.రామకృష్ణ పాల్గొన్నవారిని సత్కరించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు పవన్ ఉమాపతి, డాక్టర్ భరద్వాజ్, శ్రీకాంత్ చిలువేరు, నవీన్ తుమ్మల, సంతోష్ పిట్ల, విఎస్.శశికాంత్, శ్రీదేవి, భారతి, రవళి, సుజాత పెదిరెడ్ల, అభిష్య తనికెళ్ళ, కాసోజు ప్రభు, శ్రుతి తదితరులు అద్బుతంగా గానం చేశారు. కీబోర్డుపై సూర్యతేజ, రవితేజ, తబలపై అనీల్, శ్రీధర్, రిథమ్‌ప్యాడ్స్‌పై రాజేష్, విజయ్ వాద్యసహకారాన్ని అందించారు. వ్యాఖ్యాతగా ఎహెచ్.తులసీరామ్ వ్యవహరించారు.

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 'తెలంగాణ ప్రగతి పార్టీ'



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు దుర్గాప్రసాద్

హైదరాబాద్, డిసెంబరు 16,ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలంగాణ ప్రగతిపార్టీ ఆవిర్భవించిందని రాష్ట్ర అధ్యక్షులు టి.దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పెద్దిరాజు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవిర్భావ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాటనఆలుడతూ పేదల కనీస అవసరాలను తీర్చే విధంగా పోరాడటం చేయడంతోపాటు ప్రతిగ్రామంలో స్కూల్, ఆసుపత్రి ఏర్పాటు చేసేవిధంగా పోరాడతామన్నారు. అలాగే ప్రతి పేదవిద్యార్థికి నెలకు 1500 స్కాలర్‌షిప్, భూమిలేని పేదలకు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ పురుషోత్తం, ట్రెజరర్ రాజు, రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి : ఆకులరూప

కంటోన్మెంట్,డిసెంబర్ 16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని మతాల వారు సంతోషంగా తమతమ పండుగలను జరుపుకోవాలన్న ఉద్యేశంతో ప్రభుత్వం గిఫ్ట్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని మోండా డివిజన్ మాజీ కార్పోరేటర్ ఆకులరూప హరిక్రిష్ణ తెలిపారు. శుక్రవారం సనత్‌నగర్ నియోజకవర్గంలోని ఆదయ్య నగర్‌లో క్రిస్టియన్లకు విడుదలైన గిఫ్ట్ ప్యాకెట్లను ఆకులరూప చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరిక్రిష్ణ, గణేష్ దేవాలయం చైర్మన్ జయరాజ్, టిఆర్ఎస్ నాయకులు రాములు, నందు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



చార్మినార్,డిసెంబరు 16 ప్రభాతవార్త : పేద ప్రజలను ఆదు కోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అశోక్ పౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ అగర్వాల్ అన్నారు.చలి కాలం సందర్బంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.అశోక్ ఫౌండేషన్ తరుపున గత ఐదు సంవత్సరాలు నుంచి నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు గురించి ఆయన ప్రభాతవార్తకు వెల్లడించారు.పాతబస్తీతో పాటు పలు ప్రాంతాలలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.కరోనా వైరస్ సమయంలో ఫౌండేషన్ తరుపున దాదాపు 15 వేల వేల మంది కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయటంతో పాటు ఆక్సిజన్ సిలిండర్లు అందజేశామని ఆయన తెలియజేశారు.తెలంగాణాలోని ఆదివాసులకు దుప్పట్లు.విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేయటం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అశోక్ ఫౌండేషన్ ప్రతినిధులు ఫంకజ్ కుమార్ అగర్వాల్,ప్రియాంక అగర్వాల్‌లు పాల్గొన్నారు.

## అయ్యప్ప పూజల్లో పాల్గొన్న వీర్లపల్లి శంకర్

**-స్వాములకు అన్నదానం చేసిన ఎంపిటిసి కొమ్ముకృష్ణ**



అయ్యప్ప దేవాలయంలో వీర్లపల్లి శంకర్‌ను సన్మానించిన దృశ్యం

**నందిగామ డిసెంబర్16,(ప్రభాతవార్త :**
నందిగామ మండలం అయ్యప్ప స్వామి దేవాలయంలో శుక్రవారం నందిగామ ఎంపిటిసి కొమ్ము కృష్ణ స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు వీర్లపల్లి శంకర్‌ను, అన్నదాన ప్రభువు కొమ్ము కృష్ణ-పద్మ దంపతులను వారి కుమారులను శాలువాలతో సన్మానించారు. ఈ వేడుకల్లో గురుస్వాములు దేపల్లి కుమార్ స్వామి గౌడ్, బి.సుదర్శన్ గౌడ్, నవాబ్ పేట శేఖర్ గౌడ్, ఎంపిటిసి చంద్రాపాల్ రెడ్డి, వడ్ల రమేష్, బి.జంగయ్య గౌడ్, చించోటి కృష్ణ గౌడ్, పిట్టెల రాములు, శివ్వా గౌడ్, రాజు, వెంకటేష్ గౌడ్, చెన్నగల్ల యాదయ్య, ఉమ్మెంతాల అంతయ్య, టి.జంగయ్య, కావలి ప్రభాకర్, జెట్టావత్ వినోద్ నాయక్, శివ్వగల్ల సతీష్, కొమ్ము సాయి కుమార్, కొమ్ము గణేష్, యాదయ్య, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలక్టరేట్‌ను జయప్రదం చేయండి



గోడ పత్రిక విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 16,(ప్రభాతవార్త):**
ఈ నెల 20వ తేదిన సిపిఐ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయ ఆవరణలో చలో కలెక్టరెట్ ముట్టడి గోడ పత్రికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు. రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే కలెక్టరెట్ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల్లో గల సిపిఐ నాయకులు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, మంజుల, యాదయ్య, పోచయ్య, జంగయ్య, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోటమర్పల్లికి ఎమ్మెల్యే రాక

**మర్పల్లి డిసెంబర్ 16 ప్రభాతవార్త :**
మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి గ్రామానికి శనివారం నాడు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ రానున్నారని ఆగ్రామ సర్పంచ్ విజయలక్ష్మీరాజయ్య తెలిపారు. నీతో నేను అనే కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆరున్నర గంటలకు ఎమ్మెల్యే గారు రానున్నారని గ్రామ ప్రజల సమస్యలు గ్రామ అభివృద్దిని పరిశీలించి తగు చర్యలు తీసుకునేందుకు ఎమ్మెల్యే గారు వస్తున్నారని సంబంధిత అధికారులు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయల కోరారు.

## నర్సరీ పనులు వేగవంతం చేయాలి



నర్సరీలో మట్టిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ మహేష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 16,(ప్రభాతవార్త):**
మండలంలోని అన్ని గ్రామాల్లో నర్సరీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ మహేష్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లెడు, చౌదరిగూడ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీలను ఆయన పరిశీలించారు. నర్సరీలలో మట్టి సేకరణను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. మట్టి సురణ పూర్తి చేసి వెంటనే ప్యాకెట్లు నింపె పనులు ప్రారంభించాలని అన్నారు. ప్రస్తుతం నర్సరీలలో పనులు వేగవంతం చేస్తేనే వచ్చే వర్షాకాలంకు సకాలంలో మొక్కలను సరఫర చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. టెక్నికల్ అసిస్టేంట్లు, పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ద వహించి నర్సరీల పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టేంట్లు లక్ష్మారెడ్డి, దేవోజి తదితరులు ఉన్నారు.

## వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**-డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేశ్**

**ఆమనగల్లు, డిసెంబర్16, ప్రభాతవార్త:**
పిఏసిఎస్ రైతులకు తీసుకున్న రుణాలకు వడ్డీ మాఫి పథకం అమలు చేస్తున్నట్లు డిసిసిబి డైరెక్టర్, ఉమ్మడ ఆమనగల్లు పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. ఏకకాల రుణ పరిష్కారానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బకాయిపడ్డ వడ్డీలో 50 శాతం మాఫీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆమనగల్లు పట్టణంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌లో వైస్ చైర్మన్ దోనాదుల సత్య నారాయణతో కలిసి గంప వెంకటేశ్‌గుప్త విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమాభివృద్దికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుభీమా, సాగు నీటి ప్రాజెక్టులు, ఉచిత కరంటు వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం కోసం పాత బకాయిలపై వడ్డీ రాయితీ అమలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. వచ్చిన అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జోగు వీరయ్య, సిఈఓ దేవేందర్ తదితరులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

# 50వ జిల్లా స్థాయి వైజ్ఞానికి ప్రదర్శన పోటీలు

**-మాన్‌న్సూన్ హెల్మెట్ ప్రదర్శించిన సాత్వికకు మొదటి బహుమతి**



**మొయినాబాద్, డిసెంబర్, 16, ప్రభాతవార్త :**
రంగారెడ్డి జిల్లా స్థాయి 50వ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలను నిర్వహించారు, మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట రెవెన్యూపరిధిలోని చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా పాఠశాల విద్యార్ధిని సాత్వికకు మొదటి బహుమతి దక్కించుకుంది. శుక్రవారం బాలాపూర్ మండలంలోని శ్రీ వంశీధర్ హైస్కూల్ నాధర్‌గూల్ లో, జిల్లా విధ్యాశాఖ అధికారి, కన్వినర్, డి.ఎల్.ఎమ్.ఎస్.ఈఈ, డి.ఎల్.ఈ.పి.సి రంగారెడ్డి జిల్లా అమోయ్‌కుమార్ (ఐఏస్), వారి ఆధ్వర్యంలో బాల్ వైజ్ఞానికి ప్రదర్శన 2022/23 వ సంవత్సర 50 వ జిల్లా స్థాయి ప్రదర్శన, ఘణితం మరియు పర్యావరణ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హజరయ్యారు, మొత్తం జిల్లా స్థాయిలో వివిధ పాఠశాలల విద్యార్దులు పెద్ద ఎత్తున పాల్గోనడం జరిగింది. ఈ ప్రదర్శనలో చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల విద్యార్థి సాత్విక పర్యావరణకు సంబంధిచిన పర్యావరణ, శబ్దకాలుష్య రహిత, రోడ్డు రవాణ అనే నమూన గణిత సంబ, రేఖఘణిత ప్రాముఖ్యత నమూనాను సైన్స్‌కు సంబందించి మాన్సూన్ హెల్మేట్ అనే నమూనాను ప్రదర్శించడం జరిగింది. ఈ హెల్మేట్ అన్ని కాలాల్లో , వర్షాకాలం, సీతాకాలం, వేసవికాలా ల్లో కాలనానికి అనుగునంగా ఉపయోగించే విధంగా ఉంటుందని, ద్విచక్ర వాహన దారులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని సాత్విక ప్రదర్శించడం జరిగింది, ఈ నమూనాను అడిగి తెలుసుకోని విద్యార్ధినిని అభినందించడం జరిగింది, ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ... పట్టుదలతో ప్రయత్నంచేస్తే అసాధ్యమైంది ఏదిలేదని అన్నారు. పాఠశాలలో విద్యార్దులకు నిత్యం ఉపద్యాయులు భోదించి, విద్యార్దులకు అన్ని విధాల తోడుండి నడిపించిండం వల్లే ఈ లాంటి విజయాలు దక్కాయన్నారు, ఈ సందర్భంగా సాత్విక మెంటర్ టీచర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి సాత్వికకు 3000 రూపాయల నగదు బహుమతి మరియు ప్రశంస పత్రాలను అందజేశారు, పాఠశాలలో విద్యార్దులకు ప్రిన్సిపాల్ రమాదేవి చేతుల మీదుగా శీల్డ్ మరియు మోడల్స్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# బెల్టుషాపులే యువకుల అర్థాంతర చావులకు కారణం

**- బిజెపి నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి**
**- అర్ధంతరంగా చనిపోయిన కావలి మల్లేష్‌కు నివాళులర్పించిన బీజేపీ నాయకులు**

**షాద్‌నగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడి బెల్టుషాపులు ఉండటంతో ఎంతో మంది యువకులు తమ బంగారు భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఫరూక్‌నగర్ మండలం కందివనం గ్రామానికి చెందిన కావలి మల్లేష్ అకాల మరణం చెందాడన్న విషయం తెలుసుకొన్న బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు అతని పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... కుటుంబాల్లో కలహాలు అనిచ్చితి కుటుంబ పెద్దను కోల్పోయి రోడ్డున పడ్డ జీవితాలు ఎంతో మంది చిన్నారులు చిరుప్రాయంలో తండ్రిని కోల్పోయి అనాథలవుతున్న సందర్భాలు ఉన్నాయని, వీటన్నింటికి కారణం బెల్టుషాపులు ఏర్పాటు చేసి విచ్చలవిడిగా మద్యపానం విక్రయించడంతోనే అత్యధికంగా యువకులు మద్యానికి బానిసై అర్థంతరంగా ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కేవలం మధ్యపానం పైనే దృష్టి సారించిదని, పేద కుటుంబాలు ఏమైనా పరవాలేదు డబ్బులే ముఖ్యంగా పల్లె పల్లెల్లో బెల్టుషాపులు నిర్వహిస్తుందని ఆయన ఆరోపించారు. అధికారులు పట్టించుకోకుండా ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని గతంలో కంటే మధ్యపానం పైన అధిక రేట్లు ఎక్కువగా పెంచి అత్యధిక లాభాలు గడిస్తున్న ఈ ప్రభుత్వం, అంతకంటే ఎక్కువగా మరణాలు పెరుగుతున్న వాటి సంఖ్యను మాత్రం నియంత్రించలేకపోతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో మహిళలంతా ఏకమై ఈ మద్యపాన నిషేదానికి నడుం బిగించి బెల్టుషాపులను నివారిస్తే తప్ప ఈ ప్రభుత్వానికి బుద్దిరాదని ఆయన అన్నారు.

చేతికొచ్చిన పిల్లల జీవితాలను కొంతమెరైనా కాపాడుకోగల్గుతామని ఆయన పేర్కొన్నారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి ఉన్న ముగ్గురు కుమార్తెలను మంచి చదువులు చదివించటానికి అండగా ఉంటామని బీజేపీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంకనోళ్ల వెంకటేష్, ఆకుల ప్రదీప్, భీమయ్య, నర్సింలు, శ్రీను తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయాలి

**షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణలు పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులుగా షాబాద్ మండలానికి చెందిన బర్క శ్రీశైలం, గుడికాడి గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు కేవలం రైతుబంధు పథకం అమలు చేస్తూ సబ్సిడీలు విస్మరించారని ఆరోపించారు. రైతులకు ఒకేసారి రుణమాఫీ ఇవ్వకుండా నాలుగు సార్లు విడతలవారిగా ఇవ్వడంతో ప్రభుత్వం మాఫీ చేసే డబ్బులు వడ్డీలకే సరిపోయిందని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు జంగారెడ్డి, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్‌గౌడ్, మండల అధ్యక్షులు కిరణ్, నాయకులు మాణెయ్య, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.



బర్క శ్రీశైలంకు నియామక పత్రం అందజేస్తున్న కంజర్ల ప్రకాష్

## మైనార్టీల పట్ల వివక్ష చూపించడం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ గౌసన్

**కొడంగల్, డిసెంబర్ 16ప్రభాతవార్త**
మైనార్టీల పట్ల సీఎం కేసీఆర్ వివక్ష చూపించడం తగదని మైనార్టీ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ అన్నారు. శుక్రవారం కొడంగల్ పట్టణంలోని మసీదులో ఆయన విలేకరులతో మాట్లాడుతు ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కార్పోరేషన్ రుణాలు రూ.50కోట్లు కేటాయించడం సరికాదన్నారు. రూ.50 కోట్లతో తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా కార్పోరేషన్ రుణాలు అందించేందుకు నిధులు చాలవన్నారు. సుమారు రూ.500కోట్లు కేటాయిస్తే మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి నిధుల కేటాయింపుపై నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో మైనార్టీలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ముదిరాజ్‌లు ఐక్యతగా ఉండి హక్కులను సాధించుకోవాలి

**నర్సాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** ముదిరాజ్ కులస్తులు ఐక్యత గా ఉండి హక్కులను సాధించుకోవడానికి కృషిచేయాలని సంఘం తాలూకా ఇన్‌చార్జీ మన్నె దిగంబర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలం గూడెంగడ్డ గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మన్నె దిగంబర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ముదిరాజ్ సంఘం ఐక్యత, తాజా రాజకీయ పరి స్థితులు. మత్యశాఖ ఫెడరేషన్ గురించి తెలియజేశారు. అంతేగాక కుల దైవమైనటువంటి పెద్దమ్మ ఆలయ నిర్మాణ తదితర విషయాల గురించి చర్చించడం జరిగింది. ముదిరాజ్ కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. అనంతరం దిగంబర్‌రావును సర్పంచ్ జన్నుల నర్సింలు ముదిరాజ్, సంఘం నాయకులు శాలూవాతో సన్మానించారు.

### రైతులు వరి నారుమడులపై శ్రద్ధ వహించాలి : ఎవో

**నర్సాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** యాసంగిలో వరి పంట సాగుచేస్తున్న రైతులు వరి నారుమడులపై ప్రత్యేక శ్రద్ధవహించాలని మం డల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ అన్నారు. రైతులు వరి నారుమడిలో విత్తనం అలికిన దగ్గర నుండి నాటు వేసేవరకు నారును కాపాడుకోవాల న్నారు. యాసంగిలో నారు ఏపుగా ఎదిగినప్పటికీ ఎరుపెక్కడం వంటివి జరుగుతుంటాయని తెలిపారు. ఈ నేసధ్యంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ అనిల్‌కుమార్ తెలిపారు. ఒక గుంట నారుమడిలో విత్త నం చల్లడానికి ముందు, విత్తనం చల్లిన 12 లేక 14 రోజుల తర్వాత కిలో యూరియా ఎరువును చల్లుకోవాలన్నారు. ముఖ్యంగా మడి దున్నడానికి ముందు పశువుల ఎరువు చల్లుకోవాలన్నారు. రాత్రి సమయంలో మంచు కురుస్తుంది కాబట్టి నారుమడి చుట్టు కర్రలు ఏర్పాటు చేసి పాలిథీన్ కవర్లుగాని బస్తాలతో తయారు చేసిన పరదాలను కప్పిఉంచడం మంచిదని చెప్పారు. జింక్ లోపం ఎదుర్కోవడానికి లీటర్ నీటికి 2 గ్రాముల జింక్ సల్ఫేట్ కలిపిన ద్రావణాన్ని పిచికారి చేయాలని తెలిపారు. కాగా నారు మడిలో ఎక్కువసేపు నీటిని ఉంచకూడదని అన్నారు. ఈ మేరకు నారుమడి లో ఎప్పుడిక ప్పుడు నీటిని మారుస్తు ఉండాలన్నారు. నారుమడిలో కలుపు యాజమాన్యం చేపడితే ఎదుగుదలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. రైతులు వరినారు మడిని ఈ పద్ధతిలో చేపడితే వరినారు మంచిగా ఉండి పంటల్లో అదికంగా దిగుబడి వస్తుందని ఏఓ అనిల్‌కుమార్ తెలిపారు.

### రవాణా భద్రతకు భరోసా ఇవ్వడమే లక్ష్యం

నాగారం డిసెంబర్16, ప్రభాతవార్త : టోటల్ ఎనర్జిస్ అనుబంధ సంస్థ అయిన టోటల్ ఎనర్జిస్ మార్కెటింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తన 100వ ఆటో ఎల్పీజీ డిస్పెన్సింగ్ స్టేషన్‌ని ప్రారంభించింది. టోటల్ ఎనర్జిస్ దేశ పరిస్థితులకు అనుగుణంగా అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలతో ఆటో ఎల్పీజీ రంగంలో అగ్రగామిగా ఉంది. పెట్రోలియం, ఎక్స్‌ప్లోజీవ్స్ సేఫ్టి ఆర్గనెజేషన్ ఎఎల్‌డిఎస్ నుంచి ఇన్‌స్టాలర్, ఆపరేటర్‌గా ఆమోదించబడిన మొదటి కంపెనీ ఇది ఎల్పీజీ శక్తితో నడిచే వాహనాలు సంప్రదాయ ఇంధనాల కంటే తక్కువ సీఓ2 తక్కువ కాలుష్య కారకాలను విడుదల చేస్తాయి. మరీ ముఖ్యంగా నైట్రోజన్ ఆక్సైడ్లు పార్టిక్యులేట్ మ్యాటర్‌లను పెట్రోల్ ,డిజిల్‌తో పొల్చితే ఇది ఒక క్లీనర్ రవాణా ఇంధనంగా పని చేస్తుంది. ఎల్పీజీ రహదారి రవాణాలో భద్రతకు భరోసా ఇవ్వడంలో పరిశ్రమలో అగ్రగామి ఉంది.

### డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించిన పంచాయతీరాజ్ ఈఈ

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్16 ప్రభాతవార్త:** పేదలకు ప్రభుత్వం నిర్మించి ఇస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నాణ్యతలో ఎలాంటి రాజీ లేదని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం మెదక్ పట్టణ శివారులోని పిల్లికొట్టాల వద్ద నిర్మి స్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చే ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించడం జరుగుతుందన్నారు. జర్నలిస్టు కాలనీలో సైతం ప్రతి ఇల్లును క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనల మేరకు పనులు చేపకట్టకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన డీఈ పాండురంగారెడ్డి, ఏఈ సల్మాన్, కాంట్రాక్టర్లు ఉన్నారు.

### సిఎం కెసిఆర్‌ను కలిసిన ఎంపిపి హరికృష్ణ

**శివ్వంపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో జరిగిన భారత రాష్ట్ర సమితి(భారాస) కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా నుండి జిల్లా ఎంపీపీల ఫోరం తరపున శివ్వం పేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణకు ఆహ్వానం అందిన నేపథ్యంలో హరికృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి అపాయిట్‌మెంట్ కోరిన వెంటనే కేసీఆర్ నుండి కల్లూరి హరికృష్ణకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో జరుగు తున్న కాళేశ్వరం పనుల పనులు ఏ స్థాయిలో ఉన్నాయంటూ ఎంపీపీ హరికృష్ణను ముఖ్యమంత్రితో ఇద్దరి మధ్య జరిగిన మాటామంతీ కార్య క్రమంలో అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన కల్లూరి హరికృష్ణను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. మెదక్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్న తీరుపై అడిగి తెలుసుకున్నారు. యువ నాయకులు హరికృష్ణ రాజకీయతో పాటు జిల్లాలో ఉన్న ప్రజాప్రతినిధుల్లో చక్కని వాక్చాతుర్యం గల వ్యక్తిగా పేరు సంపాదించుకున్న కల్లూరి హరికృష్ణను కేసీఆర్ పిలిపించుకుకొని ఆయనతో మాటామంతీ చేయడంపై ఒక ప్రత్యేకత సంతరించుకుందనే చెప్పవచ్చు.

### మున్నూరు కాపు సంఘం జిల్లాకు కన్వీనర్ల నియామకం

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్16 ప్రభాతవార్త:** మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లాకు నూతనంగా కన్వీనర్లను రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య నియమించారు. జిల్లా కేంద్రంలోని పిట్లంబేస్ సంఘ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మన్నూరుకాపు సంఘం మెదక్‌జిల్లా కన్వీనర్‌గా కల్లూరి హన్మంతరావు, యువక మండలి జిల్లా కన్వీనర్‌గా బోనగిరి చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టి జగపతి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి దేమె యాదగిరి ఘనంగా సన్మానించారు.

### మినీ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన

**నర్సాపూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని జూనియర్ కళాశాల మైదానంలో మినీ స్టేడియం నిర్మాణానికి శుక్రవారం జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, ఏఇతో కలిసి కళాశాల మైదానాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మైదానంలో పర్యటించారు. నర్సాపూర్‌లో మినీ స్టేడియం నిర్మాణం గురించి వారు చర్చించడం జరిగింది. ఈమేరకు ఈ స్థలంలో మినీ స్టేడియం నిర్మాణం కు అనువుగా ఉన్నందు వెంటనే నిర్మాణం చేపట్టవల్సిన అవసం ఉంది. ఈ మేరకు ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు ఈ స్థలాన్ని నిర్ణయించగానే మినీ స్టేడియం నిర్మాణ పనులను ప్రారంబిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మున్సిఫల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి

**టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలి అనిల్‌కుమార్**

**నర్సాపూర్, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన గాలి అనిల్‌కుమార్‌ను శుక్రవారం ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గాలి అనిల్‌కుమార్‌ను శాలూవాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన వారు మాట్లాడుతూ గాలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. గాలి అనిల్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధికారం చేపటన్టేటట్లు చేయడమే లక్ష్య మన్నారు. అందుకోసం ప్రతి కార్యకర్త పట్టుదలతో కాంగ్రెస్ పార్టీ బలో పేతం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మహాలింగాపురం పాఠశాలను సందర్శించిన పీఏసీఎస్ డైరెక్టర్



పాఠశాలను సందర్శించిన పీఏసీఎస్ డైరెక్టర్

**శంకర్‌పల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామంలో శుక్రవారం ప్రాథమిక పాఠశాలను పీఏసీఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్‌రెడ్డి సందర్శించారు. పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకుని, స్కూల్‌కు ప్రహరిగోడ నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమ ంలో కెఆర్ఆర్ టీమ్ సభ్యులు పి.కాంతిరెడ్డి, బి.వెంకటయ్య, జి.సత్యం, టి.రాములు, ఎం.రవి, మాణిక్యం, రాందాస్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన చింతకాయల సుగుణమ్మ మరణించడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలు కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్ 2వేల రూపాయలను మొత్తం 5వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు యాదయ్య శ్రీరామ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, భాస్కర్ ,అభిలాశ్ గౌడ్, పరందాములు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన చింతకాల సుగుణమ మృతి చెందిన విషయాన్ని ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ రటస్ట్ ద్వారా ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలను అదే విధంగా ఎంపిటిసి మల్లికేడి అంబాజీ రూ.1000 ఉప సర్పంచ్ అజీజ్ రూ.1000 మొత్తం ఐదు వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లెకేడి అంబాజీ ,ఉప సర్పంచ్ అజీజ్, మాజీ సర్పంచ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లెమోని బాలకిష్టయ్య, యువ నాయకుడు వద్దే రాజు, తుపాకుల తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత



**తలకొండపల్లి డిసెంబర్16, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా శుక్రవారం నిరుపేద కుటుంబానికి చెందిన కాలూరీ శ్రీనివాస్ ఇంటి స్లాబ్ కోసం సిమెంట్ ,సీకులు, కంకర తదితర సామాగ్రిన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోయతయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు కటికల శేఖర్ యాదవ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఈశ్వర్, నాయకులు నరసింహ, రాఘవేందర్, చంద్రయ్య, మల్లేష్, శీతల రవి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు మృతి

**-మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన షాబాద్ జడ్పీటీసీ**



నరసింహారెడ్డి అంత్యక్రియాల్లో పాల్గొన్న నాయకులు

**షాబాద్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :**
ఆనారోగ్యంతో తెలంగాణ ఉద్యమకారుడు, టీఆర్ఎస్ పార్టీ నాయకుడు నరసింహారెడ్డి శుక్రవారం మృతి చెందారు. కరుడుగట్టిన తెలంగాణ వారిగా ఉంటూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యోమాల్లో పాల్గొని నిరసనలు, ఆందోళనలు చేసిన వ్యక్తిగా నరసింహారెడ్డికి మంచి గుర్తింపు ఉంది. అలాంటి వ్యక్తి గత కొంతకాలంగా ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆయా పార్టీల నాయకులు ఆవేధన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ఎంతో కృషి చేసిన నరసింహారెడ్డి మరణించడం పార్టీకి తీరని లోటని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. నరసింహారెడ్డి స్వగ్రామం కుమ్మరిగూడలో జరిగిన అంత్యక్రియల్లో ఆయా పార్టీల నాయకులు పాల్గొని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. షాబాద్ మండల తెలంగాణ జేఏసీ కోకన్వీనర్ మల్లారెడ్డి, సర్పంచ్ పొనమోని కేతనరమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, నాయకులు దేశమల్ల ఆంజనేయులు, యాలాల మహేశ్వరరెడ్డి తదితరులు అంత్యక్రియాల్లో పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**పరిగి డిసెంబర్16, ప్రభాతవార్త :**
పరిగి మండలం హనుమాన్ గండి తండాకు చెందిన అమ్రీ బాయ్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన పేరుపై భూమి ఉంటే రైతు బీమా వచ్చేలా చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం అరవింద రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విజయ నాయక్, కమల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సహాయం

**యాచారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సంగెం మల్లమ్మ, యాదయ్యల కుమార్తె శిరీష వివాహానికి మాజీ సర్పంచ్ రాజు నాయక్ రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఏ ఒక్క పేద కుటుంబానికి ఆడపిల్ల వివాహం భారం కాకూడదనే ఉద్దేశ్యంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సహాయం చేసిన రాజునాయక్‌కు యాదయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు యంజాల చంద్రకాంత్, యంజాల వెంకటేష్, రవీందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ రాజునాయక్

## రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు సత్కారం



రాష్ట్ర స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను శాలువా కప్పి సత్కరిస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**
కబడ్డీ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన ఇద్దరు యువకులను కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ శుక్రవారం శాలువా కప్పి సత్కరించారు. క్రీడాకారులకు ఇరువురికి ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున ప్రోత్సహక నగదు అందజేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఉదయ్, విశాల్‌లు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యారు. దీంతో సర్పంచ్ ఇరువురు యువకులను అభినందించారు. తమ గ్రామానికి చెందిన యువకులు రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. వారికి అండగా ఉండి క్రీడల్లో రాణించేందుకు తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు.

## మహాపాదయాత్ర ముగించుకున్న స్వాములకు సన్మానం



**తాండూరు టౌన్ డిసెంబర్16,ప్రభాతవార్త :** శ్రీ మణికంఠ ఆశ్రమం కరణ్ కోట్ట నుండి ఆరుగురు స్వాములు పాదయాత్రగా శబరిమల యాత్ర వెళ్లి స్వామివారి దర్శనం చేసుకొని విజయవంతంగా యాత్రను ముగించుకొని శుక్రవారం తిరిగి స్వగ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా శబరిమల మహాపాదయాత్రకు వెళ్లిన స్వాములు జనార్ధన్ ,శ్రావణ్, హరీష్, నవీన్‌లను తాండూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ అశోక్ కుమార్ ,సుభాస్ బుచ్చి బాబు, శ్రీనివాస్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి బాలేశ్వర్ గౌడ్, జగ్గయ్య గౌడ్, రాజు, వెంకటేష్, నర్సిం లు, సామేలు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉంది

**-టిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నారాయన్‌రెడ్డి**



విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎస్.నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:**
విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే భాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందని మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన తోపాజి రాధిక జాతీయ స్థాయి అథ్లెటిక్‌క్రీడలకు ఎంపిక కావడంతో ఎస్.నారాయన్‌రెడ్డి ఆమేకు రూ. 2 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్భంగా నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ...చదువులతో పాటు విద్యార్థులు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా లక్ష్యాన్ని సాధించేవరకు విశ్రమించకూడదని అన్నారు. యంపిపి టి.అనురాధరమేష్ విద్యార్థిని రాధికను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్, హెచ్‌ఎం రాములు, ఎస్ఎంసి చైర్మెన్ మర్పల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు మాదురి, గోపాల్‌రెడ్డి, శేఖర్, ఆనంద్, గ్రామస్థులు తెరువటి క్రిష్ణ, యాసని బాలప్ప, తాండ్ర యేసు పాల్గొన్నారు.

## వరి సాగుపై సూచనలు అందించిన ఏవో



**బొంరాస్ పేట్,డిసెంబరు 16,ప్రభాతవార్త:**
బొంరాస్ పేట్ మండల వ్యవసాయ శాఖ అధికారిణి పద్మావతి శుక్రవారం నాడు మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో వరి నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ విధంగా సూచనలు చేశారు. పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలన్నారు. ప్రతిరోజు ఉదయం నారుమడి నుండి నీటిని తీసివేసి వెంటనే నీరు పెట్టాలని సూచించారు. ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2కిలోల యూరియాను నారు విత్తిన 10-15రోజుల్లో చల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హన్మంతు, రైతుబందు కో-ఆర్డినేటర్ వెంకటేశం, ఏఈఓ రేణుక, గ్రామ రైతులు ఉన్నారు.

## ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్‌కు కేజీబీవీ విద్యార్థుల ఎంపిక

**బొంరాస్ పేట్,డిసెంబరు 16,ప్రభాతవార్త:**
డిసెంబర్ 18వ తేది ఆదివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో నిర్వహిస్తున్న క్యాప్టన్ కప్ సౌత్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే ఛాంనియన్షిప్‌లో కేజీబీవీ చెట్టుపల్లి తండా విద్యార్థులు ఎంపిక కావటం జరిగింది. టౌర్నమెంట్ కు సెలెక్ట్ అయిన విద్యార్థులకు బొంరాస్ పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు దుద్యాల మండల తెరాస అద్యక్షులు చాన్ పాషా అభినందించారు. టోర్నమెంట్ కు వెళ్తున్న ప్రతి విద్యార్థి పథకాలు సాధించాలని సూచించారు. విద్యార్థినిలు అందరూ మహిళ జాతిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు అత్మరక్షణగా కరాటే నేర్చుకోవాలని అన్నారు. టోర్నమేంట్ కు వెళ్తున్న విద్యార్థినిలకు రవాణా ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ రాధిక, చాంద్ పాషా, ఇర్లపల్లి సర్పంచ్ రాజు, శ్రీ సాయి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ పౌండర్ కరాటే మాస్టర్ సాయిలు, ఉపాధ్యాయులు ఉన్నారు.



# కొడంగల్ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ



రోడ్లకు నిధుల మంజూరీపై ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న సర్పంచ్

**-ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కృషితో నిధుల మంజూరు**

**కొడంగల్,డిసెంబర్ 16ప్రభాతవార్త**
కొడంగల్ నియోజకవర్గంలో రోడ్లకు మహర్దశ రానుందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని బీటీ, సీసీ రోడ్ల అభివృద్ధికి గాను ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితో నిధులు మంజూరైనట్లు బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ శంకర్‌నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు మండల పరిధిలోని పోచమ్మతాండ నుంచి మైసమ్మ తాండా వరకు రూ.1.50 కోట్ల నిధులతో బీటీ రోడ్డు మంజూరీ కావడం హర్షణీయమన్నారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని అనేక తండాలకు, గ్రామాలకు కొత్తరూపు సంతరించుకోనుందన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాలు, తండాలకు మహర్దశ రానుందన్నారు. రూ.32.43కోట్లతో 52.7 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు విడుదలైనట్లు తెలిపారు. దారి లేని ఎన్నో గ్రామాలకు నేడు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి నాయకత్వంలో నూతన రోడ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. గత పాలకులు కేవలం మాటలతో పబ్బం గడుపుకున్నారు తప్ప తండాల గురించి పట్టించుకోలేదన్నారు. పోచమ్మ తండా రోడ్డుకు నిధుల మంజూరీ కావడంపై తండావాసుల తరపున ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భూ దాతకు అండగా మేముంటాం

**-నందినినగర్ కాలనీ వాసులు**
**-సర్పంచ్,పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేత**
**-వార్డు సభ్యుని ఫిర్యాదును పరిగణలోకి తీసుకోవద్దు**

**కీసర,డిసెంబరు16,ప్రభాతవార్తః**
మండల కేంద్రమైన కీసర గ్రామంలోని నందినినగర్ కాలనీకి చెందిన ఆనబోయిన మహేందర్ అతని కుటుంబ సభ్యులు కలిసి నందినినగర్ కాలనీ నుండి భూగర్భ మురికి కాలువ నీరు పోవడానికి అవుట్‌లెట్‌కి సంబందించి నాలుగు వందల గజాల స్దలాన్ని గ్రామ పంచాయతీకి విరాళం ఇవ్వగా అతనిపై వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్ గ్రామ పంచాయతీకి ఫిర్యాదు చేయడం ఏమిటని నందినినగర్ అసోసియెషన్ సభ్యులు శుక్రవారం సర్పంచ్ నాయకపు మాధురి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందినినగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ సుమారు 60 లక్షల విలువ గల భూమిని భూగర్భ మురికి కాలువ నీరు పోవడానికి అవుట్‌లెట్ విరాళంగా ఇవ్వగా గ్రామ పంచాయతీ పాలకవర్గం అతనికి సహకారం ఇస్తామని గతంలో చెప్పడం జరిగిందని తెలిపారు. ఆనబోయిన మహేందర్ తన స్దలంలో చిన్న షెడ్డు నిర్మాణం చేస్తుంటే వార్డు సభ్యుని ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంలో పంచాయతీ పాలకవర్గం అతనికి అండగా ఉండాలన్నారు. గ్రామాభివృద్ధికి భూమి ఇచ్చిన భూ దాతపై రామారం ప్రదీప్‌కుమార్ కక్ష పెట్టుకుని ఇలా చేస్తున్నారని అన్నారు. భూ దాతకు నందనినగర్ కాలనీవాసులం అందరం అండగా ఉంటామని తెలిపారు. వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్ ఆగడాలను సాగనివ్వమని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆనబోయిన మహేందర్ కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నందినినగర్ కాలనీ అధ్యక్షులు ముస్ఫపా అలీ, ఉపాధ్యక్షులు చిన్నంశెట్టి శ్రీ రాములు, ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ ముదిరాజు, సంయుక్త కార్యదర్శులు మంచాల నర్సింహ్మా, మాధప్ప, కోశాధికారి వల్లపు కనకయ్య, అయ్యప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొత్తపేట పరమేశ్వర్, జాగిల్లపురం బాలరాజు, సలహాదారులు ఆలకుంట కర్ణ, రాజు, గౌరవ అధ్యక్షులు ఆముదాల నర్సింగ్‌రావు పాల్గొన్నారు.



నందనినగర్ భూ దాతకు అండగా మేముంటామని సర్పంచ్ మాధురికి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

# దేశీయ సాంప్రదాయ వంటకాలే ఎంతో శ్రేష్టం



విద్యార్థులు చేసిన వంటకాలను పరిశీలిస్తున్న పాఠశాల యాజమాన్యం.

**షాద్‌నగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త) :**
ఆధునిక యుగంలో మానవుల ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయని, తద్వార ఎన్నో సమస్యలను కొనితెచ్చుకుంటున్నారన్న ఆలోచనతో స్థానిక కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో దేశీయ సాంప్రదాయ వంటకాలపై శుక్రవారం ఓ వినుత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా పలు రకాల వంటకాలు తయారు చేసి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వారు తయారు చేసిన వంటకాలతో పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం రఫత్ బేగం మాట్లాడుతూ... మారుతున్న ఆహారపు అలవాట్లతో మానవాళి పూర్తిగా ఆనారోగ్యం బారిన పడుతున్నారని, ముఖ్యంగా ఈ రకం ఆహారపు అలవాట్ల వల్ల జీవన విధానంలో ఎన్నో రకాల నష్టాలను చూడాల్సి వస్తుందని ఆమె విద్యార్థులకు సూచించారు. బయటి తినుబండరాలు తినడం వల్ల అజీర్తి వంటి సమస్యలు తలెత్తి జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆమె అన్నారు. అందుకే అందరికి అర్థమయ్యేలా దేశీయ సాంప్రదాయ వంటకాలే మంచిదనే ఆలోచనతో ఈ వినూత్న వంటకాల కార్యక్రమాన్ని చేపట్టామని, దీనికి విద్యార్థుల్లో మంచి స్పందన వచ్చిందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. సంప్రదాయ వంటకాలు అమృతం లాంటివని, అవి ఔషదంలా మన శరీరాన్ని కాపాడుతాయని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం, మేనేజింగ్ డైరెక్టర్ మా సత్తార్, జోనల్ ఇంఛార్జీ మా వహీద్, ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**-ట్రాఫిక్ పోలీసులు, నాయకులు**




శామీర్‌పేట పిఎస్ కానిస్టేబుల్ షరీఫ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో బాధిత కుటుంబానికి అందజేయటానికి సిఐ సుధీర్‌కుమార్‌కు అందజేస్తున్న మండల నాయకులు బి.నర్సింలుయాదవ్, సంజీవ్‌యాదవ్ లు 10వేల రూపాయల చొప్పున ఇరువురు అందజేసిన దృశ్యం




శామీర్‌పేట పిఎస్ కానిస్టేబుల్ బాధిత కుటుంబాన్ని ఆదుకోవటానికి అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు వారికి అందజేయటానికి 50వేల రూపాయలు శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌కు అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 16, ప్రభాతవార్త**
శామీర్‌పేట పోలీస్ కానిస్టేబుల్ షరీఫ్ ఇటీవల విధి నిర్వాహణలో ఉండి రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో బాధిత కుటుంబాన్ని పలువురు ముందుకు వచ్చి ఆర్థికంగ ఆదుకుంటున్నారు. శుక్రవారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో బాధిత కుటుంబానికి మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ 10వేల రూపాయలు, ఉద్దెమర్రి యాదవసంఘం అధ్యక్షులు ఎం.సంజీవయాదవ్ 10వేల రూపాయలు శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌ను కలిసి అందజేశారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ,సిఐ రాజు, ఎస్ఐ శ్రీనివాస్. సిబ్బంది శామీర్‌పేట పిఎస్‌కు విచ్చేసిన ట్రాఫిక్ పోలీసులు 50వేల రూపాయలు జమ చేసి బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి అందజేయటానికి శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్‌కు అందజేశారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవటానికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, ముందుకు వస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవికుమార్, మునీందర్‌లు పాల్గొన్నారు.

## అన్నదానం చేయడం గొప్ప వరం

**- కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్**



అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్

**షాద్‌నగర్, డిసెంబర్ 16, (ప్రభాతవార్త) :** ఎంతో భక్తిశ్రద్దలతో నియమ నిబంధనలతో నిత్యం స్వామి వారి నామస్మరణతో మాలధారణ ధరించిన అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఓ గొప్ప వరంలాటిదని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఎంపీపీ రవీందర్‌యాదవ్ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలని, అప్పుడే మానవ జీవనవిధానం సవ్యమైన దిశలో పయాణిస్తుందని అన్నారు. అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడానికి వచ్చిన అవకాశం ఒక గొప్ప వరంలా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను, ఎంపీపీ రవీందర్‌యాదవ్‌లను అన్నదాత సుఖీభవ అంటూ ధీవించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అయ్యప్పస్వామి భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వీరమోని జనార్దన్‌ను పరామర్శించిన వీర్లపల్లి శంకర్

**కొత్తూర్, డిసెంబర్ 16, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన రిపోర్టర్ వీరమోని జనార్దన్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పరామర్శించారు. పాత్రికేయుడు జనార్దన్ తండ్రి అంజయ్య మృతి చెందారన్న సమాచారం తెలుసుకున్న ఆయన కొత్తూర్‌కు వచ్చి అంజయ్య భౌతికకాయంపై పూలు వేసి నివాళులర్పించారు. అంజయ్య మృతి పట్ల శంకర్ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీర్లపల్లి వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ



విద్యార్థులకు హాల్‌టికెట్లు అందజేస్తున్న ఉపాధ్యాయులు

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 16,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ హాల్‌టికెట్లను ప్రధానోపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు బాల్‌రాజు, ఉపాధ్యాయులు సత్యం, శ్రీనివాస్, శంకర్, బాలు, నగేష్, వెంకట్‌రావు, రమణరావు, పద్మజ, అవేలు మంగ, బాగ్యజ్యోతి, సుమ తదితరులు ఉన్నారు.

### నందివనపర్తి ప్రాథమిక పాఠశాలకు గ్రీన్ బోర్డుల బహుకరణ

**యాచారం, డిసెంబర్ 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నంది వనపర్తి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన పంబాల రాములు, యాదయ్యలు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రీన్ బోర్డును బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అభ్యసన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ. 12 వేలు విలువైన రెండు గ్రీన్ బోర్డులను పాఠశాలకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు సాధన, సహదేవ్, శ్రీనివాస్, గ్రామస్తులు పంబాల ఆంజనేయులు, గణేష్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు గ్రీన్ బోర్డులను బహుకరిస్తున్న దృశ్యం

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాదరావు, పిఎసిఎస్ మాజీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి**



ఆర్‌ఐకి మెమోరాండమ్ సయర్పిస్తున్న కాంగ్రెస్, బిజేపి నాయకులు

**కుల్కచర్ల డిసెంబర్ 16,ప్రభాతవార్త;**
సుజాత మరణానికి కారణమైన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌ను వెంటనే అరెస్టు చేసి విధుల నుండి బహిష్కరించాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు, పిఎసిఎస్ మాజి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దార్ కార్యాతయంతో ఆర్‌ఐకి మెమోరాండమ్ సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కుల్కచర్ల గురుకుల పాఠశాలలో తాత్కాలిక స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తున్న మండవెల్కిచర్ల గ్రామానికి చెందిన సుజాతను సరియైన కారణాలు తెలుపకుండా కక్ష్య పూరితంగా ఉద్యోగం నుండి తొలగించడంతో మనస్తాపానికి లోనై పెట్రోల్‌తో నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడిందని మరణానికి కారణమైన ప్రిన్సిపాల్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. సుజాత మరణంతో జీవనోపాది కరువైన ఆమె కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు తక్షణ సహాయం కింద 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రదాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు కాటన్‌పల్లి అంజిలయ్య, కాంగ్రెస్ పార్టి మండల అద్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బిజేపి మండల అద్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్, మాజి ఎంపిపి ఆంజనేయులు గౌడ్, మాజి సర్పంచ్ జానకురామ్, కుల్కచర్ల వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా**
**-ఎంపిపి టి.అనురాధరమేష్**



విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న యంపిపి

**పెద్దేముల్, డిసెంబరు 16, ప్రభాతవార్త:**
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని యంపిపి టి,అనురాధరమేష్ అన్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయము తెలిసిందే. శుక్రవారం యంపిపి టి.అనురాధరమేష్, మండల టిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రావన్‌తో కలిసి ఆమే పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు అస్వస్థతకు గురి కావడానికి గల కారణలేమిటని విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యంపిపి అనురాధ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన విషయంతో నిర్లక్షం తగదని ఉపాధ్యాయులకు, (సిసిహెచ్) నిర్వహకులకు సూచించారు. మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలలోని మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ మర్పల్లి శ్రీనివాస్, హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు మాధురి, గోపాల్‌రెడ్డి, శేఖర్, ఆనంద్, గ్రామస్థులు తెరువటి క్రిష్ణ, యాసని బాలప్ప, తాండ్ర యేసు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏల విధుల బహిష్కరణతో నిరసన



డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న వీఆర్‌ఏలు

**కొడంగల్,డిసెంబర్ 16ప్రభాతవార్త**
వీఆర్‌ఏ జేఏసీ రాష్ట్రశాఖ పిలుపు మేరకు కొడంగల్ మండలంలో శుక్రవారం వీఆర్‌ఏలు విధుల బహిష్కరణతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం జిల్లా కోకన్వీనర్ టి.గోపాల్ మాట్లాడుతు ఇటీవల కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలంలో ఆర్‌అండ్‌బీ గెస్టుహౌస్ దగ్గర నైట్ డ్యూటీ చేసుకొని తిరగి వస్తున్న తరుణంలో వీఆర్‌ఏ వంగి రవీందర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 23వేల మంది వీఆర్‌ఏలు రవీందర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి గటిస్తు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. మరణించిన వీఆర్‌ఏ రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## తిరుపతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

**కొడంగల్ రూరల్, డిసెంబర్ 16 (పభాతవార్త)ః**
అవాస్తవాలతో అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశ్యనాయక్, తార్యానాయక్, శంకర్‌నాయక్, రాజునాయక్ తదితరులు అన్నారు. శుక్రవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఇష్టానుసారంగా కాంగ్రెస్ నాయకులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి పట్ల మాట్లాడటం తగదన్నారు. ఈ నెల 13న కొడంగల్‌లో రోడ్డు ప్రమాదానికి గురైన గిరిజన మహిళ తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరిన విషయాన్ని తెలుసుకున్న తిరుపతిరెడ్డి ఆమెను పరామర్శించి ఆర్థిక సహాయం చేస్తే గిరిజనులను అవమానించారని చెప్పడం సరైంది కాదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని పదే, పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు అభివృద్ధి ఎక్కడ చేశారో చూయించాని ప్రశ్నిస్తే అవాస్తవాలతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సరైన మందులు, వైద్యులు లేకపోవడంతో తాండూర్, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. అవాక్కులు, చవాక్కులు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు